నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

మంగళవారం 28 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 28, 2023 | RANGAREDDY | పేజీలు PAGES : 12


జనంతో కిక్కిరిసిన చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభ


## కాంగ్రెస్ దొంగలను

# తరిమికొడుదాం..

షాద్‌నగర్ వరకు మెట్రో రైలు తెస్తాం

మెడికల్, పీజీ కాలేజీలను ఏర్పాటు చేస్తాం

అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

షాద్‌నగర్ సభలో సీఎం కేసీఆర్



**"పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చితీరుతాం.. షాద్‌నగర్ వరకు మెట్రో రైలు విస్తరణ, మెడికల్, పీజీ కాలేజీలను ఏర్పాటు చేసే బాధ్యత నాదే.. ఇచ్చిన మాట ప్రకారం 111 జీవోను ఎత్తివేశాం.. దీంతో చేవెళ్లలో పరిశ్రమల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థలు క్యూ కడుతున్నాయి.. చేవెళ్ల నియోజకవర్గం మొత్తానికి ఒకే విడుతలో దళితబంధు అందిస్తాం.." అని సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు.**

ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల, షాద్‌నగర్ సెగ్మెంట్లలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు ఆయన హాజరై ప్రసంగించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వస్తే షాద్‌నగర్ నియోజకవర్గానికి నెత్తిమీద కుండ ఉన్నట్లేనన్నారు. షాద్‌నగర్ ప్రాంతం ఒకప్పుడు నీళ్లకు గోసపడి ఏడ్చిన ప్రాంతమని, పదేండ్లలో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. చేవెళ్లలోని దళితవాడల నుంచి దరిద్రాన్ని దళితబంధుతో పారదోలుతామన్నారు. రైతుబంధు వేయకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారన్నారు. ఆ పార్టీ నేతలకూ కూడా దళితబంధు వస్తున్నమాట నిజం కాదా.. అన్ని ప్రశ్నించారు. ప్రజలు రాయి ఏదో.. రత్నమేదో గుర్తించి ఓటేయాలన్నారు. 24 గంటల కరెంటు కావాలన్నా.. రైతుబంధు 16వేలకు పెరగాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థులు కాలె యాదయ్య, అంజయ్య యాదవ్‌లను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. -రంగారెడ్డి, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)

ఇచ్చిన మాట ప్రకారం 111 జీవోను ఎత్తేశాం

చేవెళ్ల నియోజకవర్గం మొత్తానికి ఒకే విడుతలో 'దళితబంధు'

కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించండి

చేవెళ్ల సభలో సీఎం కేసీఆర్



లోపలి పేజీల్లో..


షాద్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన జనం..

## ధరణిని తీసేస్తే.. భూముల గోల్‌మాల్

రికార్డులన్నీ అస్తవ్యస్తం.. రైతుల బతుకులు ఆగమవుతాయ్

ధరణి — తెలంగాణ ప్రభుత్వం —

లోపలి పేజీల్లో..

## 3 గంటల కరెంట్‌తో ముప్పు తిప్పలే..

కాంగ్రెస్‌ను ఓడిస్తామంటున్న అన్నదాతలు

